WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:89
గురువారం,
05.12.2024

# అసెంబ్లీకి కేసీఆర్..?

- అధినేత వస్తారని పార్టీ శ్రేణుల్లో చర్చ
- గత కొన్నాళ్లుగా బయటకు రాని కేసీఆర్
- కొత్త సర్కారుకు కొంత సమయమిద్దామని గతంలో నేతలతో వ్యాఖ్యలు
- ఏడాది పూర్తిచేసుకున్న కాంగ్రెస్ పాలన
- ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం
- 6 గ్యారెంటీలు అమలు కాలేదంటున్న బీఆర్ఎస్
- ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కేసీఆర్‌వస్తారని శ్రేణుల్లో ఆశ



*“ అసెంబ్లీలో ఎన్నికల్లో ఊహించని ఓటమితో.. ప్రజాక్షేత్రానికి కేసీఆర్ దాదాపు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేసినా.. అది అంతంతమాత్రమనే చెప్పాలి. ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్, ఆ పార్టీ కీలకనేతలు కేటీఆర్, హరీష్ రావు.. ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ, కేసీఆర్ లేని లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోందని అటు ప్రజలు, ఇటు రాజకీయపక్షాలు అభిప్రాయపడుతున్నాయి. దీంతో, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత మరోసారి అసెంబ్లీ సమావేశం కాబోతున్న వేళ.. కేసీఆర్ రాక గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది.*

వారధి, స్టేట్ బ్యూరో:

ఎన్నికలు ముగిసి ఏడాది గడుస్తున్నా ఒకటి రెండు సార్లు మినహా కేసీఆర్ బయటకు రాలేదు. ఆ తర్వాత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. పద్దు ప్రవేశపెట్టిన తొలిరోజు సభకు వచ్చిన కేసీఆర్, మీడియా పాయింట్ దగ్గర, ప్రభుత్వతీరును ఎండగట్టి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎక్కడా బహిరంగ సభలు కానీ, ప్రెస్‌మీట్లు గాని నిర్వహించని కేసీఆర్.. ఈసారైనా అసెంబ్లీకి వస్తారా? అని సర్వత్రా ఆసక్తినెలకొంది. అయితే, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఏడాది సమయమివ్వాలని మొదట్నుంచీ చెబుతున్న కేసీఆర్.. ఆ సమయం గడిచాకే బయటకు వస్తారని చెబుతున్నారు బీఆర్ఎస్ కీలక నేతలు. ప్రజల తరపున కచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని చెప్పుకొస్తున్నారు.

**సమయం ఆసన్నమైందని పార్టీ నేతల చర్చ..**

నేతలు, కార్యకర్తలతో వరుసగా భేటీ అవుతున్న కేసీఆర్... ఈ దఫా సమావేశాలకు హాజరవుతారా? ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారా? అన్నదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న భారత రాష్ట్ర సమితికి... కేసీఆర్ రాక మరింత జోష్ తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. అయితే, ఆయన రాకపై, బీఆర్ఎస్ వర్గాల్లోనూ స్పష్టత కనిపించడం లేదు. అయితే, అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహిస్తారు? ఏయే బిల్లులు సభలో ప్రవేశపెట్టనున్నారు? అనే విషయాలపై పూర్తిషెడ్యూల్ తెలిసాక కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరైనా, ఆయనకు తగిన ప్రాధాన్యత ఉంటుందా? సభలో కేసీఆర్‌కు మైకు ఇవ్వకుండా ప్రభుత్వం అవమానిస్తే ఎలా? అనే అంశాలపై కూడా గులాబీ పార్టీ చర్చించుకుంటోంది. ఏదేమైనా, అధినేత ఆగమనానికి సమయం ఆసన్నమైందన్నది పార్టీ శ్రేణుల అభిప్రాయంగా గెలుస్తోంది. మరి, గులాబీ బాస్ ఏం చేస్తారో చూడాలి.



# ప్రజా పాలనపై విషప్రచారం

## పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమిటి..?

- అధికారం లేక పది నెలలు ఆగలేకపోతున్నారు
- తెలంగాణ ఉద్యమం ఉద్యోగాల కోసమే
- ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చాం ..కేసీఆర్ శాసనసభకు రావాలి
- ఎకరంలో రూ.కోటి పంట ఎలా పండించారో రైతులకు చెప్పాలి
- పెద్దపల్లి సభలో సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

వారధి, స్టేట్ బ్యూరో:

పదేళ్ల బీఆర్ఎస్‌పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాల విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సభలో సీఎం ప్రసంగించారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడు సీఎం అయ్యాడని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని తెలిపారు. ఉద్యోగాల కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట తెలంగాణ ఉద్యమం మొదలైందన్నారు. ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. కోటి మంది


..మిగతా 2 లో



..మిగతా 2 లో

## సభా సమరం..

- 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- పలు కీలక అంశాలపై చర్చ





## తెలంగాణలో భూ ప్రకంపనలు..

- భయంతో ఇళ్ల నుంచి జనం పరుగులు
- రిక్టర్ స్కేల్‌పై 5.3గా భూకంప తీవ్రత
- మేడారం ప్రాంతంలో భూకంప కేంద్రం గుర్తింపు

వారధి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు స్థానికులను కలవరపాటుకు గురి చేశాయి. కొన్ని జిల్లాల్లో ఇవాళ ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. సుమారు మూడు సెకన్ల పాటు భూమి కంపించింది. ఉదయం 7.25 గంటల నుంచి 7.28 గంటల మధ్య భూమి కంపించింది. భూ ప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో అర్థం కాక హడలిపోయారు. ఖమ్మం,

..మిగతా 2 లో

# తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

- చరిత్ర ఎప్పటికీ నిన్ను క్షమించదు రేవంత్
- అధికారం శాశ్వతం కాదు
- అబద్ధాల చెప్పడంలో సీఎం రాటుదేలి పోయాడు
- ఏడాది పూర్తయినా హామీల అమలులో విఫలం
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి కేటీఆర్‌ఫైర్



వారధి, స్టేట్‌బ్యూరో:

కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలని చూస్తే చరిత్ర క్షమించదని, తెలంగాణ తల్లి రూపు మార్చే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో మానుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి మళ్లీ సరైన స్థానంలో ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ పెట్టిన విగ్రహాల గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు కానీ, 125 అడుగుల

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## అసోంలో బీఫ్‌పై నిషేధం..

- సీఎం బిస్వశర్మ కీలక నిర్ణయం

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

- భారత్‌లో మొదటిది..
- రాష్ట్ర ప్రభుత్వంతో కంపెనీ కీలక ఒప్పందం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల భేటీ

..మిగతా 2 లో

# నాపై కేసును కొట్టివేయండి

- అరెస్టు చేయకుండా పోలీసులకు ఆదేశాలివ్వండి
- రాజకీయ కక్షతోనే కేసుల్లో ఇరికిస్తున్నారు
- హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్

వారధి, స్టేట్ బ్యూరో:

మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ లో కోరారు. రాజకీయ కక్షతో తనపై కేసు నమోదు చేశారని హరీశ్ రావు చెప్పారు. నిరాధార ఆరోపణలు

..మిగతా 2 లో



# ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే..

- హామీలు అమలయ్యే వరకూ వెంటపడతా
- సీఎం రేవంత్‌పై ప్రజల్లో విశ్వాసం లేదు
- పెన్షన్‌దారులకు ఒక్కొక్కరికీ రూ.24వేలు బాకీ
- కృష్ణా జలాలను ఏపీ దోచుకుపోతుంటే పట్టదా..?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2 లో





# నాలుగేళ్ల తర్వాత నీ సంగతి చూస్తా

- సీఐకి కౌశిక్ రెడ్డి బెదిరింపులు
- ఆయనతో సహా 20 మందిపై కేసు నమోదు
- నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారన్న కౌశిక్ రెడ్డి

..మిగతా 2 లో

www.varadhinews.com

2 గురువారం, 05.12.2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్

# తెలంగాణలో భూ ప్రకంపనలు..

మొదటిపేజీ తరువాయి భాగం

మహబూబాబాద్, నల్గొండలోని కొన్ని ప్రాంతాలు, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మంచిర్యాల, భద్రాద్రి జిల్లాల్లో భూ ప్రకంపనలు కనిపించాయి. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, చర్ల, చింతకాని, నాగులవంచ, మణుగూరు, భద్రాచలం ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి.

**భయంతో జనం పరుగులు**

ఉదయం 7.25 గంటల సమయంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఉత్తరం నుంచి దక్షిణం, దక్షిణం నుంచి ఉత్తరానికి కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు ప్రజలు తెలిపారు. హఠాత్తుగా భూమి కంపించటంతో వారు హడలిపోయారు. అసలేం జరగుతోందో అర్థం కాక.. భయంతో వణికిపోయారు. ముఖ్యంగా ఇంట్లో వంట సామాగ్రి, వస్తువులు ఉన్నట్లుండి కింద పడిపోవంతో ప్రజలు హడలిపోయారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఎర్రగడ్డ, బోరబండ పరిసర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. దీంతో నగర ప్రజలు భయంతో వణికిపోయారు. వరంగల్‌కు 85 కి.మీ. దూరంలో కేంద్రం

'వరంగల్‌కు ఈశాన్యంగా 85 కి.మీ. దూరంలో, బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్)కి నైరుతి దిశలో 65 కి.మీ., హైదరాబాద్‌కు వాయవ్యంగా 218 కి.మీ., విజయవాడ (ఆంధ్రప్రదేశ్)కి ఉత్తరాన 212 కి.మీ. దూరంలోని ములుగు ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది. భూమి పొరల్లోని 40 కి.మీ. లోతులో భూకంపం సంభవించడంతో భూకంప శక్తి వెదజల్లే తీవ్రత తగ్గింది'' అని ఎన్‌సీఎస్ వెల్లడించింది.

**గోదావరి ఫాల్ట్‌లో ఉండటమే కారణం**

"ములుగు ప్రాంతంలో భూకంపం సంభవించడానికి గోదావరి ఫాల్ట్ ప్రధాన కారణం. భూమి పొరల అమరికలో లోపాలు ఉండటాన్నే ఫాల్ట్ అంటారు. భారత భూపలకం ఉత్తర దిశగా కదులుతూ హిమాలయాల కిందకు వెళుతుంది. ఈ క్రమంలో జరిగే భూమి పొరల సర్దుబాటుతో భూకంపాలు సంభవిస్తుంటాయి. పొరల్లో ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడ భూకంపాలు వస్తాయి'' అని ఎన్‌జీఆర్‌ఐ భూకంప శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శేఖర్ వివరించారు. రాబోయే కొద్దిరోజులు మరిన్ని చిన్నస్థాయి ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందన్నారు.

# తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

మొదటిపేజీ తరువాయి భాగం

అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి చెప్పడానికి మాత్రం కేసీఆర్‌పై కోపంతో నోరు రావడం లేదని ఆక్షేపించారు. దీక్షాదివస్ సందర్భంగా ఇవాళ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుస్తక ప్రదర్శనను కేటీఆర్ నిర్వహించారు. కేటీఆర్‌తో పాటు పలువురు కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ చరిత్ర, గొప్పతనం శాశ్వతమని అన్నారు. వచ్చే ఏడాది నుంచి నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ సహా పది జిల్లా కేంద్రాల్లో తెలంగాణ సాహిత్య పండుగలు నిర్వహిస్తామని తెలిపారు.

తెలంగాణ ప్రకటన వచ్చిన మరుసటి రోజు నుంచే కేసీఆర్ అభివృద్ధి గురించి మాట్లాడేవారని, జూన్ 2 కంటే కూడా నవంబర్ 29, డిసెంబర్ 9 తెలంగాణకు ప్రాముఖ్యమైన కేటీఆర్ పేర్కొన్నారు.

# నాపై కేసును కొట్టివేయండి

మొదటిపేజీ తరువాయి భాగం

చేసి సంబంధం లేని కేసులో తనను ఇరికించారని హరీశ్ రావు తెలిపారు. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని హరీశ్ రావు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సిద్ధిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో డిసెంబర్ 1న హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన వ్యవహారంలో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారంటూ కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కొన్ని సెక్షన్ల కింద హరీశ్ రావుతో పాటు మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపైన కేసు నమోదు చేయడం జరిగింది. దీనిపై హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రేపు జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్ ను విచారించే అవకాశం ఉంది. తన పిటిషన్ లో ప్రధానంగా పలు అంశాలను హరీశ్ రావు పొందుపరిచారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేసిన నేపథ్యంలో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇదంతా కూడా పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమే అన్నారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు కాబట్టి కోర్టు దాన్ని పరిగణలోకి తీసుకోకుండా పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టవేయాలంటూ తన క్వాష్ పిటిషన్ లో హరీశ్ రావు పేర్కొన్నారు.

# సభా సమరం..

వారధి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9 నుంచి నిర్వహించనున్నట్టు గవర్నర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పలు అంశాలు ఈ సమావేశాల్లో చర్చించనున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది ఈనెల 9న జరిగే బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.

సంక్రాంతి తరువాత రైతు భరోసా వేస్తామని సీఎం ప్రకటించారు. అయితే, అందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా.. అర్హులైన రైతులకే దక్కేవిధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా తీసుకురానున్న ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో పెట్టి చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని సీఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సభకు కేసీఆర్ వస్తారా? లేదా? అనేదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# ప్రజా పాలనపై విషప్రచారం

మొదటిపేజీ తరువాయి భాగం

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని, వాళ్లు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా .. పెద్దపల్లి జిల్లా అని గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులకు గిట్టుబాటు ధర రాలేదన్నారు. గజ్వేల్‌లోని తన పొలంలో ఎకరాకు రూ.కోటి సంపాదిస్తున్నానని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారు. పదేళ్లు పాలించిన ఆయన.. ఎకరాకు రూ.కోటి ఎలా సంపాదించాలో మాత్రం రాష్ట్రంలోని అన్నదాతలకు చెప్పలేదు. ఆయన విద్య ఏందో.. ఆ రహస్యం ఏంటో ఈరోజుకూ అంతుచిక్కడం లేదన్నారు. కేసీఆర్ శాసనసభకు రావాలి.. తన మేధావితనాన్ని ప్రజలకు పంచాలి. ఎకరంలో రూ.కోటి పంట ఎలా పండించారో రైతులకు చెప్పాలన్నారు. బీసీ కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు పాల్గొనడం లేదని.. ఈ ముగ్గురూ బీసీ వ్యతిరేకులా? బీసీల ఓట్లు వేయించుకోలేదా? అని మండిపడ్డారు. ఒక మంచి పని కోసం ప్రభుత్వాలు ముందుకొచ్చినప్పుడు సహకరించాలని.. బీసీ కులగణనలో పాల్గొనని వారిని ఈ సమాజం బహిష్కరించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

అయితే, గత ప్రభుత్వం చేయని పనులను మనం చేసుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రోజు డిపార్ట్మెంట్ల వారిగా రూ. 1035 కోట్ల పనులను మంజూరు చేసుకున్నాం.. ఈ రోజు ఈ ప్రాంతానికి ఇన్ని నిధులతో అభివృద్ధి చేసుకోవడానికి కారణం.. ఆరోజు మీరు పార్లమెంట్ పరిధిలోని అన్ని ఎమ్మెల్యే సెగ్మెంట్లు గెలవడమే అందుకు కారణం అని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్ లో తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు కట్టిస్తాం.. భవిష్యత్ లేదు అనే కారణంతోనే కొంతమంది మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు.. 10 నెలల పాలనపై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టే సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల కోట్లు దోచుకున్నారు.. అది కూలిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు 50 సంవత్సరాలైన వాటి పరిస్థితిని.. ఇప్పుడు కట్టిన కాళేశ్వరం పరిస్థితి చూడండిని తెలిపారు. 10 ఏండ్ల గత పాలకుల పని తీరుపై చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా కేసీఆర్.. కేసీఆర్ ఐకేపీ సెంటర్ల నుంచి వడ్లు కొనుగోలు చేయమన్నాడు.. కానీ మేము మాత్రం వడ్లు పండించమన్నాంటున్నాం.. అలా చేసిన వారికి బోనస్ కూడా ఇస్తామని చెపున్నాం.. 9 నెలల్లోనే 21 లక్ష కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇక, కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం.. అలాగే, కేజీ టూ పీజీ అంత ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే..

వారధి, స్టేట్ బ్యూరో:

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు. బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అని కవిత చెప్పారు.

మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. "నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా ? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు.

కేసీఆర్ స్ఫూర్తితో, ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అనేక సామాజిక అంశాలపై తెలంగాణ జాగృతి ఉద్యమించిందని తెలిపారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పోరాడి సాధించామని గుర్తు చేశారు. 16 రాజకీయ పార్టీలను ఒప్పించి మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడానికి కృషి చేశామని స్పష్టం చేశారు.

# నాలుగేళ్ల తర్వాత నీ సంగతి చూస్తా

వారధి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన విధులను అడ్డగించి, బెదిరింపులకు పాల్పడ్డారని సీఐ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు 20 మంది బీఆర్ఎస్ నేతలపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హల్ చల్ చేశారు. బుధవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి తన ఫిర్యాదు తీసుకోవాలని సీఐను ఒత్తిడి చేశారు. ఆ సమయలో బయటకు వెళ్తోన్న సీఐ రాఘవేంద్రను కౌశిక్ రెడ్డి, తన అనుచరులతో కలిసి అడ్డుకున్నారు. తన ఫిర్యాదు తీసుకున్నాకే బయటకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ కండువా కప్పుకో**

అత్యవసరమైన పని మీద బయటకు వెళ్తున్నానని, తిరిగి వచ్చాక ఫిర్యాదు తీసుకుంటామని సీఐ చెప్పడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సీఐ వాహనాన్ని అడ్డుకుని నినాదాలు చేశారు. దీంతో సీఐ రాఘవేంద్ర వెనక్కి వచ్చి ఎమ్మెల్యే ఫిర్యాదు తీసుకున్నారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి సహనం కోల్పోయి... ఎస్ఐపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని విధులు చేయాలని సీఐని బెదిరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నీ సంగతి చెబుతానంటూ సీఐపై బెదిరింపులకు పాల్పడ్డారు. తనకు సీఎం బందోబస్తు ఉందని సీఐ వారించినా బీఆర్ఎస్ శ్రేణులు...సీఐను అడ్డుకుని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నువ్వే సెల్యూట్ కొడుతావంటూ హేళనగా మాట్లాడారు. కావాలనే మమ్మల్ని చూసి ఫిర్యాదు తీసుకోకుండా పారిపోతున్నారంటూ కౌశిక్ రెడ్డి ఫైర్ అయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు పోలీసులు ఎందుకు సెల్యూట్ కొడుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నిచారు. రేవంత్ రెడ్డి సోదరులు వార్డు మెంబర్ గా కూడా గెలవలేదన్నారు. ఎమ్మెల్యేలకు ఎలాంటి ప్రోటోకాల్ పాటించాలో పోలీసులు తెలుసుకోవాలన్నారు. తెలియకపోతే అసెంబ్లీ రూల్ బుక్ చదువుకో అంటూ విమర్శించారు. 10 ఏళ్లు తమ కింద పనిచేశారు.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సంగతి చెబుతామని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నీ సంగతి చూస్తా**

నీకు దమ్ముంటే కాంగ్రెస్ కండువా కప్పుకో, నాతో పోటీ చెయ్యి అని సీఐపై కౌశిక్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఎస్ఐకి ఫిర్యాదు ఇవ్వమని ఎలా చెబుతారంటూ ప్రశ్నించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేను సీఐ రిసివ్ చేసుకోవాలని, ఇవాళ సీఐకి ప్రోటోకాల్ నేర్పించి వెళ్తామని పీఎస్ లో కాసేపు హల్ చల్ చేశారు.



# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

- భారత్‌లో మొదటిది..
- రాష్ట్ర ప్రభుత్వంతో కంపెనీ కీలక ఒప్పందం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల భేటీ

వారధి, స్టేట్ బ్యూరో:

గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీని) హైదరాబాద్‌లో నెలకొల్పడానికి ఆ సంస్థ ముందుకొచ్చింది. ఈ కేంద్రం భారత్‌లోనే మొదటిది కాగా.. ప్రపంచంలో ఐదోది. ఆసియా పసిఫిక్ జోన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ హైదరాబాద్‌లోనే కావడం విశేషం. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ ఆధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయింది. రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ జీఎస్ఈసీకి సంబంధించిన కీలక ఒప్పందాన్ని చేసుకుంది. ఈ కేంద్రం ఒక ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. అధునాతన భద్రత, ఆన్‌లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఏడాది అక్టోబరు 3న జరిగిన 'గూగుల్ ఫర్ ఇండియా 2024' కాన్‌క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి దానిని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా.. గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ''హైదరాబాద్‌లో జీఎస్ఈసీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పర్యావరణ వ్యవస్థను సృష్టించాలనే మా దీర్ఘదృష్టికి ఇది మద్దతుగా నిలుస్తుంది. ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తుంది'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ మాట్లాడుతూ.. ''డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా నిలుస్తుంది. సేఫ్టీ సెంటర్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుంది. వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి'' అని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసోంలో బీఫ్‌పై నిషేధం..

## సీఎం బిస్వశర్మ కీలక నిర్ణయం

వారధి, నేషనల్ బ్యూరో:

అసోం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో బీఫ్ తినడంపై పూర్తిగా నిషేదం విధించింది. బుధవారం జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఈ డిసిషన్ తీసుకున్నట్టు సీఎం హిమంత బిస్వశర్మ ప్రకటించారు. రెస్టారెంట్లు, హోటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో గో మాంసం తినడాన్ని పూర్తిగా బ్యాన్ చేస్తున్నట్టు తెలిపారు. దేవాలయాల దగ్గర గోమాంసం తినడం నిషేధించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అయితే ప్రస్తుతం దానిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. పబ్లిక్ ఫంక్షన్లకు కూడా ఈ నియమం వర్తిస్తుందని చెప్పారు. గో మాంసం వినియోగంపై ప్రస్తుత చట్టం బలంగా ఉందని, అయితే దాని ప్రకారం రెస్టారెంట్లు, హోటళ్లు, మతపరమైన సమావేశాల్లో తినడంపై నిషేధం లేదని చెప్పారు. కాబట్టి ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించి కొత్త నిబంధనలను చేర్చుతామని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంపై అసోం మంత్రి పీయూష్ హజారికా స్పందిస్తూ.. బీఫ్ నిషేధాన్ని కాంగ్రెస్ స్వాగతించాలని లేదంటే పాకిస్థాన్‌కు వెళ్లి స్థిరపడాలని సవాల్ విసిరారు. మరోవైపు, ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) ఎమ్మెల్యే డాక్టర్ హఫీజ్ రఫీకుల్ ఇస్లాం అసోం ప్రభుత్వ నిర్ణయంపై స్పందించారు. ప్రజలు ఏం తినాలో, ఏం తినడకూడదో కేబినెట్ నిర్ణయించకూడదని తెలిపారు. గోవాలో బీజేపీ బీఫ్ బ్యాన్ చేయలేని, ఈశాన్య రాష్ట్రాల్లోనూ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కానీ అసోంలో మాత్రం ఎందుకు బ్యాన్ చేస్తున్నారని ప్రశ్నించారు.

# జి.ఓ 317 సమస్య పై ఉపసంఘంతో ఒరిగిందేంలేదు

- స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయాలి
- ఎస్.టి.యూ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి



వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :

స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయకుండా కేవలం స్పౌజ్ , మ్యూచువల్ , మెడికల్ గ్రౌండ్స్ ఇచ్చినంత మాత్రాన 317 జీవో బాధితులకు న్యాయం చేసినట్లు ఎంత మాత్రం కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎస్.టి.యూ భవన్ లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్వత రెడ్డి మాట్లాడుతూ 317 జి.ఓ. బాధితుల సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘంతో ఒరిగింది ఏమీ లేదని కాలయాపన మాత్రమే జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు బేషరతుగా స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించి న్యాయం చేయాలన్నారు. గెలవగానే స్థానికత ఆధారంగానే ఉద్యోగ, ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.2003 డి.ఎస్.సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయడం ద్వారా రూ.2 వేల కోట్లు ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందని ప్రభుత్వానికి సూచించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల ప్రమేయం లోని ప్రత్యేక కమిటీల ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5 వేల పీ.ఎస్ హెచ్.ఎం పోస్టులు మంజూరు చేసి బి.ఈ.డి, డి.ఈ.డి ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని,ఎస్టీటీ ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ ,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రవి , రాష్ట్ర కార్యదర్శి సిర్గంచ రవీందర్,రాజోజి భూమయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్,జిల్లా బాధ్యులు మేకల ప్రవీణ్ , శివరామకృష్ణ,అఖిల్ ,రవూఫ్, తిరుపతి చారి, రాజేష్, ప్రభాకర్, రమేష్, వెంకటేష్,గంగాధర్ వివిధ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు వసతులు కలిపించాలి..

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో ఐకేపీ ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐకేపి సెంటర్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.తేమ శాతం లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు. అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని,గన్ని బ్యాగులు,టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అకాల వర్షాల పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చెయ్యాలని అధికారులకు ఆదేశించారు.ఎలక్ట్రికల్ కాంట ను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధుసూధన్,ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ తగదు

ఎస్టియు మండల అధ్యక్షులు సి. బాలస్వామి.

వారధిన్యూస్_ఆత్మకూరు.,



ఆత్మకూరు పట్టణం జాతర మైదానం వెళ్లేదారిలో గల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం భవనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం తగదని మండల స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సి. బాలస్వామి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక మండల నాయకులకు తెలియకుండా రాష్ట్ర నాయకులు పర్వత రెడ్డి, షాద్ నగర్ కు చెందిన పుట్ట శేఖర్ కు అక్టోబర్ 25 ,2024 న రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని , ఆట్టి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 1957/2024 తో చేయడం జరిగిందని, ఇట్టి అక్రమ రిజిస్ట్రేషన్ మండల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది కావున రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



## గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వనపర్తి ఎమ్మెల్యే టీ మేఘా రెడ్డి అన్నారు. బుధవారం రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం, గౌరీదేవి పల్లి గ్రామంలో రూ. 8 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న చిన్నారులు, వృద్ధులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. గౌరీ దేవి పల్లి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాల్లో పడుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అదేవిధంగా, నాగపూర్ గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రేవల్లి మండల కేంద్రం శివారు వద్ద ఉన్న రైతు వేదిక నుంచి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వరకు సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు, ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అటవీ శాఖ కార్యాలయం వసతి గృహాలను ప్రారంభించారు. అదేవిధంగా, ఖిల్లా ఘనపురం మండలం దొంతికుంట తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సామూహిక భవన నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. డిపిఆర్ఓ సీతారామ్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



## సామాజిక సేవలో ముందున్న "నవ లిమిటెడ్" సహకారం అభినందనీయం

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- నవ లిమిటెడ్ నిర్మించిన మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట నందు అదనపు తరగతి భవన ప్రారంభోత్సవం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

నవ లిమిటెడ్ పాల్వంచ సామాజిక కార్యకలాపాలలో భాగంగా ఎర్రగుంట మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన అదనపు తరగతి గదులను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. అనంతరం ముఖ్యఅతిథి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. నవ వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్ రియర్ అడ్మిరల్ ఎల్.వి శరత్ బాబు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామమూర్తి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసిల్దార్ వివేక్, డీజీఎం చైర్మన్ కే.శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, ఎన్.శ్రీనివాసరావు సివిల్ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జాతీయ లోకదాలత్ లో కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలి

న్యాయమూర్తి కే.సాయిశ్రీ

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఈనెల 14వ తేదీన జరగబోయే జాతీయ లోకదాలత్ లో కాంపౌండబుల్ కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలని న్యాయమూర్తి కే.సాయిశ్రీ పోలీస్ అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులోని బుధవారం రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో పోలీస్ స్టేషన్ల వారీగా వివిధపెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయని ఎన్ని కాంపౌండబుల్ కేసులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రాజీకి అనుకూలమైన ఎక్కువ కేసులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రాస్కోటింగ్ ఆఫీసర్లు ఎన్. లావణ్య, బి.విశ్వశాంతి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి.రమేష్ కుమార్, 3 టౌన్ ఎస్ హెచ్ ఓ కే.శివ ప్రసాద్, చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ ఆర్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎం.రవి కుమార్, ఎం. రమాదేవి, పి.ప్రసాద్, కే.సుమన్ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


## కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నమోదు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారం లను ఆన్లైన్ డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, నాణ్యతగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ఫారమ్స్ ను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. మున్సిపాలిటీలలో కూడా డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇంకా ఏవైనా ఎన్యుమరేషన్ బ్లాక్ లల్లో ఇండ్లు సర్వే కాకుండా మిగిలిపోయి ఉంటే వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్క ఇల్లు కవర్ కావాలని, ఏ ఒక్క ఇల్లు కూడా సర్వే కాకుండా మిగిలి పోకూడదని ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, సిపిఓ భూపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నిధుల దుర్వినియోగానికి పాల్పడిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:

పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసినందుకు నలుగురు గ్రామపంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామపంచాయతీ లో నిధులు దుర్వినియోగం చేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య మరికొందరు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. డివిజన్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 15 రోజుల క్రితం గ్రామ పంచాయతీలో విచారణ జరిపారు. నివేదికను జిల్లా అధికారులకు పంపించారు. పరిశీలించిన జిల్లా అధికారులు పలకపల్లి గ్రామపంచాయతీలో పనిచేసిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టి కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శి మే 52022 నుంచి 26 డిసెంబర్ 2022 వరకు పనిచేశారు. ఈ కాలంలో ఒక లక్ష 96,823 రూపాయలు, విజయ్ కుమార్ 27 డిసెంబర్ 2022 నుంచి 05 అక్టోబర్ 2023 వరకు ఒక లక్ష 38వేల రూపాయలు, కళావతి 3,98,710 రూపాయలు, ఎం.లక్ష్మి 06 అక్టోబర్ 2023 నుంచి 07 జూలై 2024 కాల వ్యవధిలో రూ.31500. పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు గుర్తించారు. దీంతో బుధవారం పై నలుగురు కార్యకర్తలు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. అదే విధంగా అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల పంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి వారిపై సైతం విచారణ జరిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## ఛలో "యువ వికాసం" సభకు తరలివెళ్లిన మహిళా సంఘాల సభ్యులు..

- జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి..

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన యువ వికాసం సీఎం సభ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు జగిత్యాల నుండి మహిళా సంఘాల సభ్యులు, ఆర్.పి లు తరలివెళ్లారు. ఇందుకు సంబంధించిన బస్సులను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇవ్వడంతో డిసెంబర్ 3 న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని అన్నారు.గడచిన సంవత్సర కాలంలో రైతులు,యువకులు, ఎస్సీ ,ఎస్టీలు, అణగారిన వర్గాలు,మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నేతలు తమ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.10 ఏళ్ల కాలంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని,తాము పది నెలలో వేగంగా 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు.ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఏ.ఓ శ్రీనివాస్ గౌడ్,అధికారులు, ఆర్పీలు,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా దాసరి ఎన్నిక

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:



చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దాసరి రాజు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆగస్టు నెలలో జరిగిన ఆన్లైన్ ఓటింగ్ లో దాసరి రాజు ముదిరాజ్ విజయం సాధించారు. 12 మంది అభ్యర్థులు పోటీ పడగా అందరి మీద 37 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. మొత్తం రాజు కు పోలిన ఓట్లు 247. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా నామినేషన్ నాటి నుంచి నేటి వరకు అన్ని విధానాల సహాయం చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునీగంటి కమలాకర్, యువ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా ఎన్నికలకు నా వెంటే తిరిగి నాకు ఓటింగ్ చేయించిన యువ నాయకులకు, వెంటే తిరిగిన మిత్ర బృందాని కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సమ్మెకు సిద్ధమవుతున్న ఏస్ఎస్ ఏ ఉద్యోగులు
- జిల్లా విద్యాశాఖాధికారి కి సమ్మె నోటీసు అందజేత
- సమస్యలు పరిష్కరించాలని ఈనెల 9 నుండి సమ్మెకు సన్నద్ధం
- ఎస్ఎస్ఏ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న

వారధి న్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ చేయాలని సమ్మెకు సిద్ధమంటూ మహబూబాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి కి సమ్మె నోటీసు ను అందజేశారు,అనంతరం యస్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత 18సంవత్సరాలుగా సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని నాటి పీసీసీ అధ్యక్షుడు,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కానీ నేటికీ మా సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఈనెల 6వ తేది నుండి రిలే దీక్షలు,9వ తేదిన రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న 33జిల్లాలో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు,ఇప్పటికయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సీఆర్పీల సంఘం నాయకులు భాస్కర్ రావు, డిపి ఓ ఆఫీసు సిబ్బంది నదిమ్,రమేష్,హసీనా,బిందు,ప్రభావతి,పోటీల జిల్లా అధ్యక్షులు ప్రభాకర్,నారాయణ, సిఓ గణేష్,మెసెంజర్ల సంఘం రాష్ట్ర నాయకులు భిక్షపతి,పార్వతి,తదితరులు పాల్గొన్నారు





## గుట్ట పైకి శ్రమ దానంతో మెట్ల నిర్మాణం స్ఫూర్తిదాయకం..

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

గుట్టపై స్వామి వారికి ఒక కి.మీ మేర శ్రమ దానంతో మెట్ల నిర్మాణం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొనియాడారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి, గొల్లపల్లె గ్రామంలో గట్టు మల్లన్న దేవుని ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి చాలా మహిమ గల వారి ఆలయం అని అన్నారు. వెల్దుర్తి,గొల్లపల్లె,వంజారీ పల్లి,నర్సింగపూర్ గ్రామ ప్రజలు దాదాపు 300 మంది శ్రమ దానం తో మెట్లు నిర్మాణం చేయడం, గ్రామాల మధ్య ఐక్యతకు నిదర్శనం గా నిలుస్తోందని తెలిపారు.వెల్దుర్తి, గొల్లపల్లె గ్రామాలకు పల్లె దవాఖాన మంజూరు చేస్తానని తెలిపారు.పశువుల ఆసుపత్రి కి సైతం నిధులు మంజూరు చేయటం జరిగిందని అన్నారు.బావాజీ పల్లి రోడ్డు మంజూరు అయిందని, టెండర్ వల్ల కొంత ఆలస్యం అయ్యిందని అన్నారు. గొల్లపల్లె కు రూ.5 లక్షలు సీ.సీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని, అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రవీణ్, పకాష్,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి,వెంకటేష్, మాజీ ఎంపీటీసీ శేఖర్,సదాశివ రావు ,నరేందర్ రావు, శ్రీనివాస్ రావు,శాంతపు రావు,వెంకటేష్,శ్రీకాంత్,మహేష్,గౌడ్,విజయ్,గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**వారధి న్యూస్, పెబ్బేర్:** మండలంలోని రంగాపూర్ నుండి గుర్రం గడ్డ వెళ్ళే దారిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతొ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది వెళ్ళి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున ట్రాక్టర్ ను తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తహశీల్దార్ లక్ష్మీ తెలిపారు. మొత్తం 4 ట్రాక్టర్ల కు గాను 3 ట్రాక్టర్ల కు ఆన్లైన్ అనుమతులు ఉన్నట్లు మిగిలిన ఒక్క ట్రాక్టర్ నెంబరు టి ఎస్ 32 టి 8983, టి ఎస్ 31బి 9790 ఓనర్ రాజేష్ పై ఆర్ డి ఓ కు ఫిర్యాదు పంపినట్లు అమె తెలిపారు.



## ఐడిఓసిలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఐడిఓసి కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యంతో పట్టుదల ప్రతిభతో రాణించాలని అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన జాబ్ కార్డు ద్వారా పని దినాలు కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులకు తేలిక పాటి పనులు కేటాయించడం గ్రామానికి దగ్గరగా అత్యధికంగా పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. 202324 సంవత్సరానికి గాను జిల్లాలో సుమారు 3000 మందికి 35 వేల పని దినాలు దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరిగిందని తెలిపారు. క్రైస్తవ సంబంధం లేకుండా అర్హులైన అందరికీ సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లేనినా మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులకు ఉన్నతమైన హోదా కల్పించుటకు వారిని వివాహం చేసుకునేలాగా అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వినికిడి యంత్రాలు లాప్టాప్ లు ఫోన్లు అందజేస్తుందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన యంత్ర పరికరాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఎకనామికల్ రిహాబిటేషన్ పథకం క్రింద 2022 23,2023 24 సంవత్సరానికి గాను జిల్లాలో 56 మందికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధికి కృషిచేసిన అసోసియేషన్ సభ్యులు ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు ఉద్యోగస్తులు, దివ్యాంగులు పాల్గొన్నారు.




## వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉంది

- రాష్ట్ర వన్యప్రాణి కమిటీ డైరెక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:

అమ్రాబాద్ నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి వన్యప్రాణులను సంరక్షించడం మనందరి బాధ్యత అని అచ్చంపేట ఎమ్మెల్యే రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ బోర్డు డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు అటవీశాఖ వనమాలిక సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ అభయారణ్యంలో అనేక వన్యప్రాణులు ఉన్నాయని వాటికి హాని తలపెట్టకుండా సంరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అడవుల సంరక్షణ దేయంగా ఈ యొక్క వన్యప్రాణి సంరక్షణ విభాగం పనిచేస్తుందని అన్నారు. ఐసీసీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన అగ్నిమాపక నియంత్రణ పరికరాలను అటవీ శాఖ సిబ్బందికి అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అటవీ శాఖ అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయాల సముదాయాలు, బీట్ ఆఫీసర్స్ క్వార్టర్స్ ను హైదరాబాద్ నుంచి వర్చువల్ పద్ధతిలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. కొత్తగూడెంలో అటవీ కార్యాలయ సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కిష్టా గౌడ్ టీజీఎఫ్డిసి కొత్తగూడెం డివిజన్ మేనేజర్ జి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాయినిజైపాల్

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:



చారకొండ మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు నాయని జైపాల్ బుధవారం వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాలలో అత్యధికంగా ఓట్లు సాధించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం జరిగింది.గౌరవ శ్రీ రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఓటింగ్ జైపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామినేషన్ వేయడం జరిగింది విస్పక్షపాతంగా జరిగిన ఎన్నికల లో జైపాల్ విజయం సాధించారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే తమ లక్ష్యం

- ఈషాదక్ జడ్చర్ల ఎక్స్ప్రెస్ వేస్ దాతల ఔన్నత్యం
- నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం..

వారధి న్యూస్, షాద్ నగర్:-

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఈషాదక్ జడ్చర్ల ఎక్స్ప్రెస్ వేస్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీ వాడ్యాల నరసింహారెడ్డి ప్రశంసించారు. ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన " నీటి శుద్ధి కేంద్రాన్ని ఈషాదక్ జడ్చర్ల ఎక్స్ప్రెస్ వేస్ ప్రవేట్ సంస్థ, " మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సమాజానికి స్వచ్ఛమైన నీరు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని కొనియాడారు. మరిన్ని సేవ కార్యక్రమాలు తమ గ్రామానికి అందించాలని ఆకాంక్షించారు. గ్రామస్తులందరూ నీటి శుద్ధి కేంద్రాన్ని వినియోగించుకొని , మెరుగైన ఆరోగ్యం పొందాలన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన ప్రాజెక్ట్ మేనేజర్, టోల్గేట్ మేనేజర్ రాతిరం, భాను ప్రకాష్, సేఫ్టీ మేనేజర్, జగదీష్ అడ్మిన్, సాయిరాం, నరేష్ కు ప్రతి ఒక్కరికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తుప్పరీ శేఖర్, వెంకటేష్,రాజు, శివరాజ్ గౌడ్, మట్ట వెంకటేష్ గౌడ్,రమేష్ , వీరా చారి ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇమాన్యుల్ స్థానిక ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును రాజకీయంగా ఎదుర్కోలేకే ప్రభుత్వ కేసు నమోదు

**బిఆర్ఎస్ నాయకుడు మామిళ్ళ ఆంజనేయులు**

వారధి న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి



తెలంగాణలో రేవంత్ రెడ్డి,చక్రధర్ గౌడ్ లాంటి సంస్కారం లేని చిల్లర నాయకుల ద్వారా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేయించడం సీఎం రేవంత్ రెడ్డి దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం. అన్నారు ఈ కేసు నమోదు చేయడం మూర్ఖపు చర్య దీనిని బుధవారం నాడు బిఆర్ఎస్ నాయకుడు మామిళ్ల ఆంజనేయులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే తన జీవిత ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు గారి పై కేసు నమోదు చేయడం యావత్తు తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నది. అంతేకాకుండా అమలు గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి ఈ ప్రభుత్వం యొక్క మోసపు విధానాలు ఎండగడుగుతాం, ప్రజలకు అండగా నిలుస్తున్నటువంటి హరీష్ రావు గారిని అక్రమ కేసులతో నియంత్రించాలని అనుకోవడం అరచేతితో సూర్యకాంతిని ఆపినట్లు ఉంటుంది. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన హరీష్ అన్న రాష్ట్ర ప్రజల కొరకు ధైర్యంతో ముందుకు సాగుతూనే ఉంటారు. అందుకు యావత్తు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరం అండగా ఉంటాం. ఇకనైనా ఈ ఊకా దంపుడు ఉపన్యాసాలు మాని నాయకులపై అక్రమ కేసులు పెట్టడం పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు హరిషన్న ఈ ప్రభుత్వ మెడలు వంచుతూనే ఉంటాడు. ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రమైన పోరాటం చేస్తూనే ఉంటాం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హరీష్ రావు పై ఫోన్ టాపింగ్ కేసు సీఎం దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం

**మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్**

వారధి న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి



తెలంగాణలో రేవంత్ రెడ్డి,చక్రధర్ గౌడ్ లాంటి సంస్కారం లేని చిల్లర నాయకుల ద్వారా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేయించడం సీఎం రేవంత్ రెడ్డి దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం. అన్నారు ఈ కేసు నమోదు చేయడం మూర్ఖపు చర్య దీనిని బుధవారం నాడు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే తన జీవిత ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు గారి పై కేసు నమోదు చేయడం యావత్తు తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నది. అంతేకాకుండా అమలు గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి ఈ ప్రభుత్వం యొక్క మోసపు విధానాలు ఎండగడుగుతాం, ప్రజలకు అండగా నిలుస్తున్నటువంటి హరీష్ రావు గారిని అక్రమ కేసులతో నియంత్రించాలని అనుకోవడం అరచేతితో సూర్యకాంతిని ఆపినట్లు ఉంటుంది. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన హరీష్ అన్న రాష్ట్ర ప్రజల కొరకు ధైర్యంతో ముందుకు సాగుతూనే ఉంటారు. అందుకు యావత్తు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరం అండగా ఉంటాం. ఇకనైనా ఈ ఊకా దంపుడు ఉపన్యాసాలు మాని నాయకులపై అక్రమ కేసులు పెట్టడం పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు హరిషన్న ఈ ప్రభుత్వ మెడలు వంచుతూనే ఉంటాడు. ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రమైన పోరాటం చేస్తూనే ఉంటాం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అనుమతులకు విరుద్ధంగా అక్రమ బ్లాస్టింగులు

- దళితుల భూములు రికార్డుల్లో మాయం
- నిబంధనలు గాలికి.. అడ్డగోలుగా తవ్వకాలు
- మంజీరా మెటల్ ఇండస్ట్రీ నిర్వాకం..!
- కంకర మాటున కాసుల దందా

వారధి న్యూస్, మెదక్ జిల్లా ప్రతినిధి :



కొండలను పిండి చేస్తున్నారు. నేల ,నీరు పర్యావరణం కలుషితమవుతున్న వారికి పట్టింపు లేదు. ఇల్లు బీటాలు వారిన. ప్రమాదాలు జరిగిన. పంటలు నష్టపోయిన. భూగర్భ జలాలు అంతరించిన. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా బోరు బ్లాస్టింగ్ లతో మొబైల్ క్రషర్లు ఏర్పాటుచేసి కంకర మాటున కాసుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్న ప్రాంతంగా కనిపిస్తుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మంజీరా మెటల్ ఇండస్ట్రీ రైతుల పాలిట.. శాపంగా మారింది. ఈ క్రషర్ దాష్టికాలను ప్రజలు ఫిర్యాదు చేస్తే అక్రమాలను అరికట్టాల్సిన పోలీస్, రెవెన్యూ, అటవీ అధికారుల అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బొక్కలో వేస్తున్నారని రైతాంగం వాపోతున్నారు.

### స్థానిక అవసరాల కోసం స్టోన్ క్రషర్ ఏర్పాటు

20 ఏళ్ల క్రితం స్థానిక గ్రామపంచాయతీ అగ్రిమెంట్లో రాంపూర్ గ్రామంలోని అటవీ, ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 373లో రెండు హెక్టార్ల క్వారీ లీజు తీసుకొని స్టోన్ క్రషర్ ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి. ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన కంకర,డస్ట్ కోసం మామూలు బ్లాస్టింగ్ తో క్రషర్ ఏర్పాటుకు అనుమతి తీసుకున్నారు. అప్పట్లో గ్రామ పంచాయతీకి నెలవారి కొంత అమౌంట్ ఇవ్వడంతో పాటు, ఇల్ల నిర్మాణం కు సగం ధరకే కంకర ఇచ్చేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. కంకర,డస్ట్ నిల్వ చేసేందుకు చుట్టుపక్కల భూములు రైతులకు ఆశలు కల్పించి భూములు లీజుకు తీసుకున్నారు.

### అడ్డగోలుగా బ్లాస్టింగులు...

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు భూమి అయినా, ప్రభుత్వ భూమి అయినా మామూలు బ్లాస్టింగ్ తో 9 ఫీట్ల లోతు వరకు మాత్రమే క్వారీ నుంచి కంకర తీయాల్సి ఉంటుంది. కానీ క్రషర్ నిర్వాహకులు బ్లాస్టింగ్ తో 60 నుంచి 70 ఫీట్ల లోతు వరకు తవ్వకాలు జరిపి కంకర తీస్తున్నారు.మెరుపులను తలపించే విధంగాప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. బోరు బ్లాస్టింగ్ లతో దగ్గర్లోనే ఉన్న ఇండ్లు బీటలు పారాయి. పక్క పొలాల్లో ఉన్నరైతుల బోర్లలో మోటర్లు ఇరుక్కుపోతున్నాయి.

### దెబ్బతింటున్న పర్యావరణం

క్రషర్ యజమానులు ఇష్టారితిగా బ్లాస్టింగులు జరుగుతుండడంతో పెద్ద ఎత్తున దుమ్ము , ధూళి పక్కనే ఉన్న మొక్కలపై, రైతులు సాగుచేసిన పంటలపై పడుతుంది. రాతి పొడి కారణంగా పంట దిగుబడి తగ్గుతుంది. అడవిలో ఉన్న వన్య ప్రాణులు సైతం మృత్యువాత పడుతున్నాయి. క్రషర్ నుంచి హైవే రోడ్డు వరకు పెద్ద పెద్ద టిప్పర్లతో కంకర, డస్ట్ రవాణా చేస్తుండడంతో రోడ్డు ప్రక్కన భూముల్లో సాగు చేసిన పంటలన్నీ దెబ్బతింటున్నాయి. దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

### గుట్టు చప్పుడు కాకుండా కెపిసి తో ఒప్పందం

స్థానిక అవసరాల కోసం చిన్నచిన్న బ్లాస్టింగ్లతో క్వారీ నిర్వహిస్తామని ఒప్పందం కుదుర్చుకున్న యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా మెదక్ ఎల్లారెడ్డి రోడ్డు పనులు చేపడుతున్న కేపిసి కంపెనీతో కంకర,డస్ట్ రవాణా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. రోజుకు 30 నుంచి 40 టిప్పర్ల కంకర,డస్ట్ తయారు చేసేందుకు ఇక్కడ ఏర్పాటు చేసిన క్రషర్ సరిపోకపోవడంతో మరో రెండు మొబైల్ క్రషర్లను ఏర్పాటు చేశారు. దాంతో నిత్యం పెద్ద పెద్ద బోర్ బ్లాస్టింగ్లతో బండలు పిండి చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా క్రషర్లు ఏర్పాటు చేస్తున్న.. మైనింగ్ అధికారుల చప్పుడు చేయకుండా ఉండటంతో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.

### దళితుల భూములు రికార్డుల్లో మాయం

రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 373 లో కొంతమంది దళితులకు ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం ఆన్లైన్ చేసింది. అట్టి భూమిని సాగు చేసుకుని వచ్చిన పంట ఉత్పత్తులతో దళితులు జీవిస్తున్నారు. కాగా క్రషర్ ఏర్పాటు చేసిన తర్వాత కంకర నిల్వ ఉంచేందుకు క్రషర్ యజమానులు సుమారుగా 20 నుంచి 25 మంది రైతులకు డబ్బు ఆశ చూపి వారి భూములను లీజుకు తీసుకొని వారి నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకున్నారు. రెవెన్యూ అధికారులతో క్రషర్ యజమానులు చేతులు కలిపి దళితుల భూములను రికార్డులో వారి పేర్లు లేకుండా తొలగించారు. కొంతమంది రైతుల భూములను ప్రభుత్వ భూమిగా నమోదు చేయించారు. దాంతో దళిత రైతులు ఆందోళనచెందుతున్నారు.

### యధేచ్చగా రాయల్టీ ఎగవేత..

క్వారీ ఏర్పాటు నుంచి అడ్డగోలు తవ్వకాలలో ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా ఎగ వేశారు. దాంతో అక్రమ తవ్వకాలపై అధికారులు గ్రామస్తుల విద్యార్థితో కదిలిన మైనింగ్ అధికారులు విచారణ జరిపి 201617 సంవత్సరంలో 21లక్షల 62 వేల రూపాయల పెనాల్టీ విధించారు అంతేకాకుండా అనుమతులు రద్దు చేశారు. దాంతో ఇంకో వ్యక్తిపై పర్మిషన్ తీసుకొని క్రషర్ నడుపుతున్నారు. ప్రస్తుతం కూడా రోజుకు 200 రూపాయల నుంచి 300 రూపాయలు సంవత్సరానికి లక్ష రూపాయలు మాత్రమే రాయల్టీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, అంటే మైనింగ్ అధికారుల తీరు అర్థం అవుతుంది.

### టిప్పర్లను అడ్డుకున్న స్థానికులు

రాంపూర్ గ్రామంలోని మంజీరా మెటల్ ఇండస్ట్రీ నుండి అడ్డగోలుగా కంకర, డస్ట్ రవాణాను స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. స్థానికులు నిర్మించుకున్న ఇండ్లకు కంకర లేదని చెప్తుతూ, రోడ్డు పనులకు రవాణా చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## జగిత్యాల పట్టణాభివృద్ధి కి కోట్ల రూపాయల నిధులు...

**పట్టణ నలువైపులా అభివృద్ధి కి కృషి చేస్తా..**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్....**

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల పట్టణంలోని 32 వ వార్డులో రూ.10.5 లక్షలతో సిసి రోడ్డు,డ్రైనేజ్, స్లాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 32 వార్డులో రూ. 40 లక్షల పనులు ఇంకా మిగిలి ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పట్టణంలో కాంట్రాక్టర్ లకు రూ.5 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందని తెలిపారు.కండ్లపల్లి,ముప్పాళ్ళ చెరువులో చేపలు వదలడం జరిగిందని,రైతులకు ఏక మొత్తంలో రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు.రైతుబంధు కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని అన్నారు.మహిళల కోసం రూ. 500 గ్యాస్, గృహాలకు ఉచిత కరెంట్,ఉచిత బస్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.జగిత్యాల పట్టణం నలువైపులా అభివృద్ధి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి,ఏ.ఇ అనిల్, కౌన్సిలర్ లు కూసరి అనిల్, పిట్ట ధర్మరాజు,పంబాల రాంకుమార్, జుంభర్తీ రాజ్ కుమార్,కూతురు రాజేష్,నాయకులు కొలగని సత్యం, కూతురు శేఖర్,గట్టు రాజు, ప్రభాత్ సింగ్ ఠాకూర్,శ్రీరామ్ భిక్షపతి,పవన్ గౌడ్, చిట్ల మనోహర్,ఏనుగుల రాజు,వెంకన్న,కొండ్ర నర్సయ్య, బింగి రాజశేఖర్,మహేష్,కాముని బుచ్చయ్య, అనిల్, పాల్గొన్నారు.



## గిరిజనుల హక్కులకై అలుపెరుగని పోరాటం చేస్తా

**ఫరూక్ నగర్ మండల లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా పాత్ల వత్ సంతోష్**

**అవకాశం ఇచ్చిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు**

వారధి న్యూస్, షాద్ నగర్:-

గిరిజనుల హక్కులకై వారి నయమైన డిమాండ్ల కోసం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం కొనసాగిస్తానని ఫరూక్నగర్ మండలం నూతన ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షునిగా ఎన్నికైన సంతోష్ నాయక్ స్పష్టం చేశారు. బుధవారం ఎల్ హెచ్ పి ఎస్ మండల కమిటీ అధ్యక్షులు ఎన్నికైనందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు తన నియమాకానికి సహకరించిన రాంబల్ నాయక్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన జాతి ప్రజల కోసమే ఏర్పడిన ఎల్ హెచ్ పి ఎస్ కమిటీలో తనకు మండల పదవి అప్పజెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ విప్లవాలకు కేరఫ్ అడ్రస్ గా మారిందని ఆయన గుర్తు చేశారు. రాంబల్ నాయక్ నేతృత్వంలో రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగిన గిరిజనులకు అండగా ఎల్ హెచ్ పీ ఎస్ ఉంటుందని తెలిపారు. కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఇలాంటి పదవులు అప్పజెప్పినందుకు సంతోష్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన నియమితులైన ఉపాధ్యక్షుడిగా నేనవాత్ శివరాజ్ నాయక్, పాత్లవాత్ ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శిగా జటావత్ వినోద్, వెంకటేష్ నాయక్, సురేష్ నాయక్, కార్యదర్శిగా నేనవత్ శ్రీనివాస్, ఆంగోత్ శివశంకర్, కేతావత్ రాజేందర్ నాయక్, కోశాధికారిగా పాత్ల వత్ దేవేందర్ , లౌద్య శ్రీను పాత్ల వత్ రాజు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## ఐదు ఏళ్ళ పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**జిల్లా వ్యాధి నిరోధకదికారి పరిమళ**

వారధి న్యూస్, పెబ్బేరు:

చిన్నపిల్లల వ్యాక్సిన్ కేంద్రాలను బుదవారం జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ తనిఖీ చేశారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలు, కంచిరావు పల్లి, రంగాపురం లో జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ తనిఖీ చేశారు.సందర్భంగా అమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించే విదంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు.ప్రతి ఆరోగ్య ఉప కేంద్రము లో ప్రతి బుధవారం మరియు ఔట్ రీచ్ గ్రామములో ప్రతి శనివారం రోజు వ్యాధి నిరోధక టీకాలు కేంద్రము ఏర్పాటుచేసి పిల్లలందరికీ టీకాలు వెయ్యాలనీ అన్నారు. అలాగే హై రిస్క్ ప్రాంతంలో ఉన్న పిల్లలు గుర్తించి వారికి కూడా వ్యాధి నిరోధక టీకాలు వెయ్యాలని డాక్టర్ పరిమళ చెప్పినారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రయ్య, పి హెచ్ ఎన్ లీలమ్మ , హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.



## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్.

**బి జె పి నాయకురాలు బాల త్రిపుర సుందరి.**

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

ఆరు గ్యారెంతుల పేరుతో తెలంగాణలో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి నాయకురాలు బాల త్రిపుర సుందరి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీనా వైఫల్యాలను ఎండగట్టేందుకు బుధవారం జడ్చర్ల పట్టణంలో భారీ సభను ఏర్పాటు చేశారు. రాజాపూర్ మండల కేంద్రంలోని ర్యాలీ ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఎలాంటి హామీలు నెరవేర్చకుండానే రైతు పండుగ జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.
నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జడ్చర్లకు ర్యాలీగా వెళ్లి సభను విజయవంతం చేశారని బాలా త్రిపుర సుందరి తెలిపారు.
ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు ఆచారి తదితరులు హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటిసు బోర్డులో ప్రదర్శించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:




ఈనెల 5వ తేదీన సాయంత్రంలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు జిల్లా అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియకు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారులు ఫోటో ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు.

# నేల తల్లిని కాపాడుకుందాం




భూమి ఉపరితలంపై అభివృద్ధి చెంది మొక్కల పెరుగుదలకు తోడ్పడే చిన్న రాతి కణాలు, శిథిలాలు, సేంద్రీయ పదార్థాలు, హ్యూమస్ కలయికను సరళంగా నేల అంటారు. 2050 నాటికి ప్రపంచ ఆహార అవసరాలను తీర్చడానికి వ్యవసాయ ఉత్పత్తి 60% అధికంగా పెరగాలని అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మనం తీసుకుంటున్న ఆహారంలో తొంభై ఐదు శాతానికి పైగా నేల నుండి వస్తుంది. మొక్కలకు అవసరమైన 18 సహజ రసాయన మూలకాల్లో 15 మూలకాలను నేలలు సరఫరా చేస్తాయి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో, నేల కోతను, కాలుష్యాన్ని తగ్గించడంలో, నీటి వడపోతను మెరుగుపరచడంలో, స్థిరమైన ఆహార వ్యవస్థలను నిర్మించడంలో ఆరోగ్యకరమైన నేలలు కీలక పాత్ర పోషిస్తాయి. కార్బన్ నిల్వలో పాత్ర పోషిస్తున్న కోట్లాది జీవులకు నేల నిలయం. కేవలం రెండు నుండి మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తి చేయడానికి వెయ్యి సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తల అంచనా. సుస్థిర భూసార నిర్వహణ ద్వారా 58% వరకు ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చు

### ప్రపంచ నేల దినోత్సవం:

ఆరోగ్యకరమైన నేల ప్రాముఖ్యతపై దృష్టి పెట్టడానికి, నేల వనరుల సుస్థిర నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 న ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించబడుతుంది. ఆహారాన్ని అందించడం, పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇవ్వడం, వాతావరణ మార్పులను తగ్గించడం, నేల సారవంతం అవసరాన్ని నొక్కి చెప్పడం ఈ రోజు లక్ష్యం. ప్రపంచ నేల దినోత్సవం 2024 థీమ్" నేలల సంరక్షణ: కొలవడం, పర్యవేక్షించడం, నిర్వహించడం" ఇది నేల ఆరోగ్యం, ఆహార భద్రత, పర్యావరణ స్థితిస్థాపకత మధ్య పరస్పర సంబంధాన్ని బలపరుస్తుంది. నేల కోతను ఎదుర్కోవటానికి సారవంతమైన పై మట్టిని కోల్పోయే కోతను నివారించే పద్ధతులను ఈ రోజు
నొక్కి చెబుతుంది. నేల లక్షణాలను అర్థం చేసుకోడానికి, ఆహార భద్రత కోసం స్థిరమైన నేల నిర్వహణ కొరకు, నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ రకాలయిన నేల సమాచారం యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకతను ఇది తెలియజేస్తుంది.

### ఎదుర్కొంటున్న సవాళ్లు:

వాతావరణ మార్పులు, మానవ కార్యకలాపాల నేపథ్యంలో మన నేలలు క్షీణిస్తున్నాయి. నేల కోత సహజ సమతుల్యతను దెబ్బతీస్తుంది. నీటి లభ్యతను తగ్గిస్తుంది. జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తుంది. ఆహారంలో విటమిన్లు పోషకాల స్థాయిని తగ్గిస్తుంది. నేల క్షీణత, కాలుష్యం, అస్థిరమైన పద్ధతులు వంటి సవాళ్లు నేడు ఎదురవుతున్నాయి. ఇవి
భూసారాన్ని తగ్గించడం, పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీయడం, ప్రపంచ ఆహార భద్రతకు ముప్పు కలిగించడం చేస్తాయి. నేల క్షీణతకు నేల కోత ఒక కారణం. గాలి, నీరు వంటి సహజ శక్తులు, అటవీ నిర్మూలన, అనుచిత భూ వినియోగ పద్ధతులు వంటి మానవ కార్యకలాపాలు నేల క్షీణతకు కారణాలవుతున్నాయి. ఇది వ్యవసాయాన్ని దెబ్బతీయడమే కాకుండా నదీ పూడిక సమస్యలను పెంచి ప్రవాహ సామర్థ్యాన్ని తగ్గించి వరదలు కలిగించి నేల కోతకు పరోక్ష కారణమవుతుంది. సేంద్రియ ఎరువులు లేకుండా రసాయనిక ఎరువులపై ఆధారపడటం వల్ల భూమి గట్టిపడి కాలక్రమేణా భూసారం సారం క్షీణిస్తుంది. హరిత విప్లవం తర్వాత నదీ లోయ ప్రాజెక్టుల కమాండ్ ఏరియాల్లో ఇబ్బందులు కనిపించాయి. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (నాస్) ప్రకారం దేశంలో వార్షిక నేల నష్టం రేటు హెక్టారుకు 15.35 టన్నులు. ఫలితంగా 53.7 నుండి 80 లక్షల టన్నుల పోషకాలు కోల్పోతున్నాయి.

### మన దేశంలో పరిస్థితి:

మన దేశ మొత్తం భూభాగంలో దాదాపు సగం క్షీణతను ఎదుర్కొంటున్నందున దేశం ఏటా లక్షల టన్నుల మట్టి, పోషకాలను కోల్పోతుంది. ఇది జాతీయ ఉత్పాదకతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మన దేశ నేలలు ప్రధానంగా నత్రజని, భాస్వరం లోపం కలిగి ఉంటాయి. ఇండో గంగా మైదానాలు, ఈశాన్య ప్రాంతాల నేలలలో భాస్వర లోపం, దక్షిణ భాగంలో నత్రజని లోపం ఎక్కువగా ఉంది. అసమతుల్య ఎరువుల వాడకం నేల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. 1990లలో దేశంలో పొటాషియం లోపం ఎక్కువగా కనిపించింది. 2000లో సల్ఫర్ లోపం ఒక ప్రధాన సమస్యగా ఉద్భవించింది. దాదాపు 36.5% మట్టిలో జింక్ లోపం ఉంది. బోరాన్ లోపం 23.4% నేలల్లో కనిపిస్తుంది. 4.20% నేలల్లో రాగి లోపం గమనించవచ్చు. మాంగనీస్ లోపం 7.10% నేలలను ప్రభావితం చేస్తుంది.

### పరిష్కారాలు:

నేల పోషకాలు, ఆరోగ్యాన్ని పెంచేందుకు పంట మార్పిడి పరిరక్షణ వ్యవసాయ పద్ధతులను అమలు చేయాలి. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సేంద్రీయ వ్యవసాయం,డిజిటల్ వ్యవసాయం, కర్బన వ్యవసాయాలను ప్రోత్సహించాలి. డిజిటల్ అగ్రికల్చర్ అనేది "ఐసిటి (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్) డేటా ఎకోసిస్టమ్‌లు, అందరికీ సురక్షితమైన పోషకమైన సరసమైన ఆహారాన్ని అందజేస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా స్థిరంగా చేయడానికి సకాలంలో లక్ష్య సమాచారం, సేవల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. వాతావరణ పర్యవేక్షణ, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ మొదలైనవి ఈ పద్ధతిలో అనుసరిస్తారు. కార్బన్ వ్యవసాయం ( కార్బన్ సీక్వెస్ట్రేషన్ ) అనేది వ్యవసాయ నిర్వహణ వ్యవస్థ. ఇది భూమి మరింత కార్బన్‌ను నిల్వ చేయడానికి వాతావరణంలోకి విడుదల చేసే గ్రీన్ హౌస్ వాయువుల మొత్తాన్ని తగ్గిస్తుంది . ఇది వాతావరణం నుండి కార్బన్డయాక్సైడ్ తొలగించబడిన రేటును మెరుగుపరచడానికి తెలిసిన అభ్యాసాలను కలిగి ఉంటుంది. మొక్కల పదార్థం నేల సేంద్రీయ పదార్థంగా మార్చబడుతుంది. మెరుగైన భూ నిర్వహణ, పరిరక్షణ పద్ధతుల ఫలితంగా కార్బన్ లాభాలు కార్బన్ నష్టాలను అధిగమించినప్పుడు కార్బన్ వ్యవసాయం విజయవంతమవుతుంది. ఎడారీకరణ, అనియంత్రిత పశుపోషణ, అటవీ నిర్మూలన జనాభా ఒత్తిళ్లు వంటి మానవ నిర్మిత చర్యలు ఎడారి లాంటి పరిస్థితులను వ్యాప్తి చేస్తున్నాయి. దేశంలో సుమారు 1.2 కోట్ల హెక్టార్ల భూమికి సరైన డ్రైనేజీ లేకపోవడం, లింక్ చేయని కాలువల నుండి నీరు కారడం వల్ల ముంపుకు గురవుతుంది. దీనివలన లవణీయత, క్షారత్వం పెరుగుతుంది. పంజాబ్, హరియాణాలో మితిమీరిన నీటి పారుదల పద్ధతులతో అధోగతి పాలవుతున్నాయి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ దీర్ఘకాలిక కార్సినోజెనిక్ ప్రభావాలతో రసాయన విషాన్ని, భారీ లోహాలను నేలలలోకి ప్రవేశపెడుతుంది. పారిశ్రామిక వ్యర్థాలు పేలవమైన వ్యర్థాల నిర్వహణ మట్టి కలుషితానికి మరింత దోహదం చేస్తుంది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ నేల యొక్క భౌతిక, రసాయన జీవ లక్షణాలను తీవ్రంగా మారుస్తుంది. దుక్కు దున్నడం, పంట మార్పిడి, సేంద్రీయ పదార్థాల జోడింపు, లాంటి స్థిరమైన నేల నిర్వహణ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, నేల కోతను తగ్గిస్తాయి, నీటి నిల్వలను మెరుగుపరుస్తాయి. ఈ పద్ధతులు నేల జీవవైవిధ్యాన్ని కూడా సంరక్షిస్తాయి, సారాన్ని మెరుగుపరుస్తాయి. వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో కీలక పాత్ర పోషిస్తాయి.



జనక మోహన రావు దుంగ
8244045230

## చెరకు టన్నుకు 4,000, బోనస్ 1000 అందించాలి

**చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి.**

వారధి న్యూస్, ఆత్మకూరు:



రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు ధర రూ.4,000, మరియు బోనస్ రూ.1000 అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రైతులు షుగర్ కెన్ కమీషనర్ హైదారాబాద్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అదనపు కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు, 2014లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు, 202324 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని టన్నుకు రూ1000 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అన్నారు. తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తులు వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూప లో చెల్లించాలని అన్నారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు.
కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్దతిలో ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చోరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడ్డుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉపాధి అవకాశాలు మరింత దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి బొంతు రాంబాబు , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, మాదినేని రమేష్, డి బాల రెడ్డి, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, తోటకూర రాజు, యనమద్ది లెనిన్, యనమద్ది రామకృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, మాడపాటి రాజేష్, బి వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి: ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఆంజనేయులు.

వారధి న్యూస్, పెబ్బేరు:

పెబ్బేరు మండల కేంద్రంలోని గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలనీ ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణభారతి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నడుస్తుండటంతో తక్షణమే కళాశాలన్ని సీజ్ చేసి కళాశాల చేయాలన్నారు. బుధవారం కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాల కు ఇంటర్మీడియట్ బోర్డు అఫ్లియేషియన్ అనుమతి ఇవ్వలేదు. అయినప్పటికీ ఇంటర్ బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల ను అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. దీంతో అనుమతి రాకపోవడంతో అటు అడ్మిషన్ సమయం ఇటు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు సమయం ముగించడం జరిగింది. దీంతో నూతనంగా చేరిన 22మంది విద్యార్థుల యొక్క బ్రతుకులు రోడ్డున పడిన పరిస్థితి ఉంది. కనుక ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలను తక్షణమే సీజ్ చేయాలని కళాశాల యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాలలో చేరిన విద్యార్థుల కు న్యాయం చేయాలని ఆయన అన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ తగదు

**ఎస్టియు మండల అధ్యక్షులు సి. బాలస్వామి.**

వారధిన్యూస్_ఆత్మకూరు.,

ఆత్మకూరు పట్టణం జాతర మైదానం వెళ్లేదారిలో గల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం భవనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం తగదని మండల స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సి. బాలస్వామి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక మండల నాయకులకు తెలియకుండా రాష్ట్ర నాయకులు పర్వత రెడ్డి, షాద్ నగర్ కు చెందిన పుట్ట శేఖర్ కు అక్టోబర్ 25 ,2024 న రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ,



ఆట్టి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 1957/ 2024 తో చేయడం జరిగిందని, ఇట్టి అక్రమ రిజిస్ట్రేషన్ మండల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది కావున రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియ

**వారధి న్యూస్_ఆత్మకూరు.,** ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు ఇటీవల నిర్వహించిన నమోదు చేసే ప్రక్రియలు కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలో గాను 34 బ్లాకులు గారు నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సి శశిధర్ పేర్కొన్నారు. ఇట్టి నమోదు ప్రక్రియ రెండు రోజుల నుంచి కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు మంగళవారం నాటికి 13 శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. కంప్యూటర్ నమోదు లో ఎలాంటి తప్పు లేకుండా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు.



## మండల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వారధి న్యూస్, పెగడపెల్లి/జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలు,ఆఫీసుకు వచ్చే అన్ని దరఖాస్తులను,ఎప్పటికప్పుడు ఆర్జీలను ప్రజలకు అందించాలని ఆదేశించారు.అనంతరం రికార్డ్ గది, ఫైల్స్, ఆన్ లైన్ లో నమోదు దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మార్వో ఆఫీసు కు వచ్చే దరఖాస్తులను లను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదులను కూడా పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యాలయ అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు .కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సూదన్,తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో అధిక దిగుబడి

- జీవామృతం మరియు డాస్పతి పద్ధతులపై అవగాహన
- శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మోజర్ల విద్యార్థుల సందర్శన.

వారధి న్యూస్, షాద్ నగర్:-



ప్రకృతి సిద్ధమైన వనరులను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడి పొందేందుకు సేంద్రియ పద్ధతితో మంచి ఫలితాలు సాధించవచ్చని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మోజర్ల విద్యార్థులు అన్నారు. మోసర్ల యూనివర్సిటీ విద్యార్థులు ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్లను సందర్శించి సేంద్రియ పద్ధతిలో జీవామృతం, డాస్పతి తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....జీవామృతం, డాస్పతి పద్ధతిలో నేల నాణ్యతతో పాటు పంటల ఉత్పత్తి మెరుగుపడి రైతులు అధిక దిగుబడితో లాభసాటిగా కొనసాగుతారన్నారు. అదేవిధంగా జీవామృతం తయారీలో 200 లీటర్ల నీటిలో, 10 లీటర్ల దేశీ గోమూత్రం, 10 కిలోల దేశీ ఆవు పేడ, 2 కిలోల శెనగ పొడి మరియు బెల్లం, 1 కిలోల రసాయన రహిత మట్టి, తయారు చేసిన మిశ్రమంలో వేస్తే. సాగు చేసిన పొలాలు , రసాయన ఎరువులు అవసరం లేకుండా పంటలు వేగంగా మరియు సహజంగా పెరుగుతాయి. అధిక దిగుబడిపై శిలీంధ్రాలు మరియు బ్యాక్టీరియా ఏజెంట్ల ప్రభావం, మెరుగైన మొక్కల శక్తి మరియు వ్యాధి నిరోధకతను పెంచడం తగ్గుతుందని పేర్కొంది. దాసుపతి పురుగుల మందులా పనిచేసి రసాయనాల అవసరం లేకుండా పంటలను కాపాడతాడు. ఆర్గానిక్ బ్యాలెన్స్‌తో వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుంది. పంటల పూత మెరుగవుతుంది. ఇది రసాయనాలు లేకుండా పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఈ పద్ధతుల ద్వారా పండించే పంటలు వ్యవసాయానికి అనువైనవి, అవి ఆర్థికంగా, పర్యావరణంగా మరియు ఆరోగ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో రైతు పేరు బాలరాజు, విద్యార్థినులు తరుణ్య, హర్షిత రెడ్డి, అశ్విత, కె. వైష్ణవి, హర్షిత.ఎంఎస్‌నేహ, జాన్సీ, చరిత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులు పంపిణీ**

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:

తొర్రూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చు పెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



## మోరే భాస్కర్ మృతికి మద్దెల సంతాపం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ దళిత నాయకుడు మోరే భాస్కర్ బుధవారం మరణించారు. విషయం తెలుసుకొని రామవరంలోని వారి స్వగృహంలో ఉంచబడిన పార్తివ దేహాన్ని బుధవారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సినీగీత రచయిత గాయకులు సమాజ సేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సందర్శించి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆదరించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు అసలు సిసలైన తెలంగాణ ఉద్యమ ప్రప్రథమ నాయకుడు తొగరు రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల ఉమారాణి, ప్రముఖ న్యాయవాది నిర్భయ ఆర్గనైజేషన్ కన్వీనర్ మల్లెల ఉషారాణి, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, నవ యువ నాయకుడు కొప్పరి నవతన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా మాజీ సిపిఐ పార్టీ వార్డు మెంబర్ మహిళా సమాఖ్య నాయకురాలు ఇటీవలే దివంగతులైన స్వర్గీయ భువన దశదినకర్మకు సారయ్య కాలనీలో గల వారి సగృహానికిఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆదరించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు కృష్ణమూర్తి, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి సీనియర్ సిటిజన్ అయిన అంకుల్ మోహన్ లాల్, సామాజిక ఉద్యమకారులు నవ యువ నాయకులు మద్దెల సాయి సుధీర్, కేదాసి కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో పాములపై అవగాహన

వారధి న్యూస్, మహబూబ్‌నగర్:



తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మయూరి ఈకో పార్క్‌లో పాములపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాలుగు పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు , 30 మంది అటవీ సిబ్బంది హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పాములపై అవగాహన కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలని ఆమె ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా పాముల ప్రాముఖ్యత, వాటి సంరక్షణ అవసరాన్ని సమాజానికి తెలియజేయడం జరిగింది. జైవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో స్పష్టం చేసింది.



## వసతి గృహాలను సందర్శిస్తే ప్రభుత్వానికి భయమెందుకు...?

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించేదాక ప్రభుత్వం పై పోరాటమే..
- విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదు...
- బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గంలో గల గురుకుల పాఠశాలలో గురుకులాల బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.విఎ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా లో గల గొల్లపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హాస్టళ్ళను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాలను సందర్శిస్తే ప్రభుత్వానికి భయమెందుకని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం హాస్టల్స్ సందర్శనకు వెళ్తే ప్రశ్నిస్తున్నారని అక్రమ కేసులు పెడతారా అని ప్రశ్నించారు.
విద్యార్థుల పలు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని అన్నారు.
దాదాపు ఆరు నెలల నుంచి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు చెల్లించడం లేదన్నారు. హాస్టల్ లో సమస్యలు చాలా ఉన్నాయని, వాటర్ సరిగ్గా లేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.తల్లి దండ్రులను కలవడానికి కూడా పిల్లలను నిర్బంధంలో ఉంచి మాత్రమే మాట్లాడిపిస్తారని విద్యార్థులు చెప్తున్నారని అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల ర్యాగింగ్ చేస్తున్నారని,కొన్ని సమస్యల వల్ల ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి ఉందని వారు అంటున్నారని తెలిపారు.కేసీఆర్ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకుల విద్యా వ్యవస్థ నేడు కుప్పకూలిందని వాపోయారు.శిథిలమవుతున్న ఈ తరాన్ని కాపాడు కోవడం కోసం కేటీఆర్ గురుకులాల బాట కార్యక్రమానికి పిలుపునిచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి గురుకులాల బాట జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జక్కుల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు రామడుగు రాజేష్, నాయకులు అజాం రిషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# సెగలు పుట్టిస్తున్న మాళవిక







ట్ బ్యూటీ మాళవిక శర్మ నెట్టింట లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. డెనిమ్ జాకెట్ లో మాళవిక హాట్ ఫొజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ ఫొటోలు మీరు కూడా చూసేయండి.నెట్టింట గ్లామర్ షోతో నెట్టింట సెగలు పుట్టిస్తున్న యంగ్ బ్యూటీ మాళవిక. స్లీవ్ లెస్ డెనిమ్ జాకెట్ లో మాళవిక హాట్ ఫోజులకు కుర్రాళ్ళు ఫిదా.ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు 'స్టన్నింగ్', సూపర్ అంటూ ఫైర్ ఇమేజీలతో కామెంట్లు పెడుతున్నారు.తరచూ నెట్టింట లేటెస్ట్ ఫొటోలతో మాళవిక అందాల సందడి.ఇటీవలే హీరో సుదీర్ బాబు సరసన 'హరోంహర' సినిమాలో మెరిసిన బ్యూటీ.మోడల్ గా కెరీర్ ప్రారంభించిన మాళవిక ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ.. రవితేజ సరసన 'నేల టికెట్' సినిమాతో హీరోయిన్ గా పరిచయం.లుగులో భీమా, నేల టికెట్, హరోంహర, రెడ్ సినిమాల్లో నటించిన మాళవిక